విశాలాంధ్ర కృష్ణా జిల్లా

స్ఫూర్తి ప్రదాత కవి జాషువా

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రముఖ తెలుగు కవి గుఱ్ఱం జాషువా అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి, నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పేర్కొన్నారు. గురువారం నవయుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తన సాహిత్యంతో సమాజంలోని మూఢాచారాలు, వర్గ సంఘర్షణ, ఆర్థిక అసమానతలపై పోరాడిన అభ్యుదయ వాది గుఱ్ఱం జాషువా అని ఈ సందర్భంగా జేసీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, జిల్లా కలెక్టరేట్ ఏవో రాధిక, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో... టీడీపీ నేత బొర్రా

విశాలాంధ్ర-ఉయ్యూరు:- చంద్రబాబు రిమాండ్ నేపథ్యంలో... జడ్జి హిమబిందు పై అనుచిత పోస్టులు పెట్టారనే నెపంతో... కంకిపాడుకు చెందిన యువనేత... బొర్రా వెంకట్‌ను గురువారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. చంద్రబాబును 'జైలు' కు పంపించారన్న కోపంతో జడ్జి 'హిమబిందు'ను కించపరుస్తూ కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో పెట్టిన అసభ్యకర పోస్టులపై రాష్ట్రపతి, ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే. వెంకట్‌ను బందరుకు తరలించి అక్కడే .. పోలీసులు విచారణ చేస్తున్నారు.. వెంకట్ రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది. వెంకట్ పెట్టిన పోస్టులపై... పోలీసులు ఆరా తీస్తున్నారు.

స్వామినాథన్ మృతి బాధాకరం

విశాలాంధ్ర-గుడివాడ : భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ చెన్నైలోని ఆయన నివాసంలో మృతి చెందడం బాధాకరమని నుగాలాపు జయలక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, శ్రీనివాస ఆటో ఇంజినీరింగ్ వర్క్స్ అధినేత మాజీ మున్సిపల్ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు విశేష కృషి చేశారన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడినిచ్చే వరి రకాలను అభివృద్ధి చేయడంలో స్వామినాథన్ కీలకపాత్ర పోషించారన్నారు. భారతదేశంలోని తక్కువ ఆదాయంతో రైతులు ఎక్కువ దిగుబడిని ఉత్పత్తి చేయడానికి సహాయపడిందన్నారు. ఆయన మొదటి ప్రపంచ ఆహార బహుమతిని అందుకున్నారు. స్వామినాథన్ అనేక అవార్డులను అందుకున్నారు. అయన భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం అయన చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు. ఈ ప్రకటనలో ట్రస్టు సెక్రటరీ నుగలాపు వెంకటసురేష్‌బాబు ఉన్నారు.

నేడు ఉయ్యూరులో.. సీపీఐ కృష్ణా జిల్లా సమితి

హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-ఉయ్యూరు:- స్థానిక రిజిస్టర్ ఆఫీస్ పక్కన ఉన్న నేషనల్ లాడ్జిలోని ఫంక్షనహాలులో ఈ నెల 29వ తేదీన సీపీఐ కృష్ణాజిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందని సీపీఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి టి తాతయ్య గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. అజెండా సంతాప తీర్మానం, రాజకీయ రిపోర్టు, పార్టీ కార్యక్రమాలపై సమీక్ష, రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయాలపై చర్చ, ఏఐటీయూసీ ప్రజాసంఘాల మహాసభల నిర్వహణ, ప్రజా సమస్యలపై పోరాటం వంటి వాటిపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు సీనియర్ నేత మేరుగు విజయ్‌కుమార్ అన్నారు. సభ్యులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరశింహరావు ఉన్నారు.

వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్తారు

విశాలాంధ్ర-పమిడిముక్కల: సీఎం జగన్ మోహన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోక పోతే ప్రజలే బుద్ధి చెబుతారని పామర్రు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్లకుమార్ రాజా అన్నారు. గురువారం కపిలేశ్వరపురంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా వర్ల మాట్లాడుతూ నిరసన దీక్ష లో పాల్గొన్న మహిళలు నాయకులు "బాబు తోనే మేము" ప్లే కార్డ్ లు ప్రదర్శించారు. దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం సీనియర్ నాయకులు తాతినేని రాంబ్రహ్మాం, డి.వెంకట నారాయణ, చిగురుపాటి జగదీష్, కంచర్ల సురేష్, కొడాలి వెంకటేశ్వరరావు, యం.వి.సుబ్బయ్య, ఎల్.బాబురావు, వసంతరావు, ఎ.గోపాలకృష్ణ, బి.సంజయ్, కాకాణి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు బయటకు వచ్చేవరకు పోరాటం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, చంద్రబాబును విడుదల చేసే వరకు పోరాటం ఆగదని తెలుగుదేశం నాయకులు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి.వి.ఫణికుమార్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్‌లు అర్ధనగ్న ప్రదర్శనతో అరగుండు గీయించుకుని, అరమీసంతో వినూత్నంగా గురువారం నిరసన చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి. కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, గొర్రెపాటి గోపీచంద్, తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర కార్పొరేషన్ అధ్యక్షుడు, ఎండి ఇలియాస్ పాషా, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర ప్రధాన కార్యదర్శి, పిప్పళ్ళ వెంకట కాంతారావు, తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ మచిలీపట్నం నియోజకవర్గం అధ్యక్షురాలు, లంకిశెట్టి నీరజ, తదితరులు మద్దతు తెలిపారు.

నందివాడ మండలం నాయకుల దీక్షలు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరహారదీక్షలు గురువారం 16వ రోజులకు చేరాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు అధ్వర్యంలో 16వ రోజు రిలే నిరహరదీక్షలు చేస్తున్న నాయకులకు పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీలు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకరాల సురేష్, షయ్యద్ జబీన్, సింగవరపు ప్రభాకరరావు, యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధాకర్, చాట్రగడ్డ రవికుమార్ ,పిల్లా సాల్మన్, మద్దాలి ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు : కాగిత

విశాలాంధ్ర-పెడన: వైసీపీ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత.కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కాగిత నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పార్టీ పరిశీలకుడు సాధన బోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు శలపాటి వీర ప్రసాద్ పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, జెడ్పీటీసీ ఆర్జా నగేష్, తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో సీపీఐ నేతల సంఘీభావం

విశాలాంధ్ర-గన్నవరం : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గన్నవరం నియోజక వర్గ టిడిపి పార్టీ అధ్వర్యంలో రిలేనిరహారదీక్ష 26వ రోజున గురువారం గన్నవరం పట్టణ టిడిపి అధ్యక్షులుజాస్తి శ్రీధర్ ఆధ్వర్యంలో దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షకు సీపీఐ నేతలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు జాస్తి వెంకటేస్వశరవు, పట్టణ టీడీపీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, ఉంగుటూరు మండల అధ్యక్షులు అరుమల్ల వెంకట కృష్ణ రెడ్డి మద్దుకురి విజయ కుమార్,లాయర్ జస్తి తాతారావు, జూపల్లి సురేష్,బూసే నాగప్రసాద్, తంగిరాల శ్రీను,మండవ లక్ష్మీ తులిమిల్లి జస్సీ కాట్రగడ్డ అరుణ,బూసే సరితా సీపీఐ నాయకులు పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, కార్యవర్గ సభ్యులు కట్టవరపు విజయరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, కె సుగుణరావు తదితరులు పాల్గొన్నారు.

అరగుండు చేయించుకున్న చంద్రబాబు అభిమాని

మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా... గురువారం గన్నవరం పార్టీ కార్యాలయం దీక్ష శిబిరం వద్ద అరగుండు చేయించుకొని అభిమాని తంగిరాల శ్రీనివాసరావు,(స్వామి) చంద్రబాబు ను వెంటనే విడుదలచేయాలని నిరసన తెలిపారు.

డ్రైవర్లకు ఆర్థికసాయం : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన: వాహన మిత్రుల ఆప్తమిత్రుడు సీఎం వైఎస్ జగన్ అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కొనియాడారు. బతుకు బండి లాగుతూ కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్ అన్నదమ్ములకు బాసటగా వైయస్సార్ వాహన మిత్ర పథకం ఎంతో ఉపయుక్తంగా ఉందని మంత్రి జోగి రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సొంత వాహనం కలిగిన ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, వాహన మరమ్మతులు మరియు ఇతర అవసరాల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10 వేలు ఆర్థిక సహాయంగా అందిస్తున్న ఏకైక మనసున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మంత్రి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత వాహనం ఉన్న ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఏటా పది వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందిస్తూ వారి సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ ప్రభుత్వం అని మంత్రి జోగి రమేష్ వెల్లడించారు .ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ పెడన నియోజకవర్గ పరిధిలోని వాహన మిత్ర లబ్ధిదారుల వివరాలు పత్రికల వారికి విడుదల చేశారు.పెడన నియోజకవర్గ పరిధిలోని కృత్తివెన్ను ,బంటుమిల్లి, గూడూరు పెడన గ్రామీణ మండలాలు మరియు పెడన పట్టణంలోని 1299 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు వరుసగా ఐదో విడత పది వేల రూపాయల నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరగనుందని మంత్రి జోగి రమేష్ వెల్లడించారు. పెడన నియోజకవర్గ పరిధిలోని కృత్తివెన్ను మండలానికి చెందిన 213 మంది, బంటుమిల్లి మండలానికి చెందిన 239 మంది, గూడూరు మండలానికి చెందిన 339 మంది మరియు పెడన పట్టణ మరియు పెడన గ్రామీణ మండలాలు చెందిన 508 మంది సొంత వాహనం కలిగిన ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు మొత్తం 1299 మందికి ఒక కోటి 29 లక్షల 90 వేల రూపాయల ఆర్థిక సహాయంగా అందించనున్నట్లు మంత్రి జోగి రమేష్ వివరించారు.

రైతాంగ సంక్షేమానికి కృష్ణారావు కృషి

విశాలాంధ్ర-చల్లపల్లి : వ్యవసాయశాఖ అధికారిగా రైతాంగ సంక్షేమం కోసం మండవ కృష్ణారావు కృషిచేశారని శాసన మండలి చీఫ్ విప్ డా.ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. చల్లపల్లి మండలం నాదెళ్లవారి పాలెంకు చెందిన విశ్రాంత వ్యవసాయశాఖ అధికారి మండవ కృష్ణారావు ప్రథమ వర్ధంతి నాదెళ్లవారిపాలెం గ్రామంలోని ఆయన స్వగృహంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మారెడ్డి మాట్లాడుతూ, బాపట్ల అగ్రికల్చర్ కళాశాలలో తాము చదుకున్నామనీ, తనకంటే మూడేళ్ల సీనియర్ అని తెలిపారు. నాటి నుంచీ చివరి రోజుల వరకూ నిబద్ధత కలిగిన వ్యక్తిగా కృష్ణారావు నిలిచారనీ, వ్యవసాయశాఖ అధికారిగా ఎక్కడ ఉద్యోగం చేసినా మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, ఇన్కంట్యాక్స్ చీఫ్ కమీషనర్ కెవిఎస్. చారి, ఏపీ అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ వై. మదుసూధనరెడ్డి, అటవీశాఖ మచిలీపట్నం రేంజ్ అధికారులు షేక్ ఆసిఫ్ షరీఫ్, సిహెచ్.సుజాత, జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గౌరి పర్తి సురేష్ బాబు, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సీపీఐ నాయకులు మల్లుపెద్ది అజయ్‌కుమార్, పాలడుగు రత్నబాబు, టీడీపీ నాయకులు నాదెళ్ల వెంకట నరసయ్య, సజ్జా చలపతిరావు, తుమ్మల చౌదరి బాబు, వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. కృష్ణారావు కుమారుడు, శ్రీపృథ్వీశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి ప్రదాత, పారిశ్రామికవేత్త మండవ రవీంద్ర, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రసాద్‌కు ఏపీయూడబ్ల్యూజే నేతల పరామర్శ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రోడ్డు ప్రమాదానికి గురై కుడికాలుకు ఆపరేషన్ చేయించుకున్న ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు, బంటుమిల్లి మండలం సీనియర్ పాత్రికేయులు నందిగామ శివశంకర వరప్రసాద్‌ను గురువారం ఏపీయూడబ్ల్యూజే బంటుమిల్లిశాఖ పాత్రికేయులు పరామర్శించారు. పాత్రికేయులకు ఎటువంటి సమస్య వచ్చినా యూనియన్ పరంగా గాని, వ్యక్తిగతంగా గాని ముందుండి సమస్యపరిష్కారానికి కృషిచేసేవారన్నారు. భగవంతుని దయవల్ల ప్రసాద్ తొందరగా కొలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. ఏపీయూడబ్ల్యూజే బంటుమిల్లి శాఖ పాత్రికేయులు పాలడుగు వెంకటేశ్వరరావు, మాగంటి కనక చింతయ్య, పులి మల్లిఖార్జునరావు, పరసా కుటుంబరావు, దాసరి జోజిబాబు, జి శ్రీనివాసరావు (బొమ్మ) యేనుమల కొండ, దూసనపూడి ప్రసాద్, సెల్ షాపు నాని తదితరులు ప్రసాద్‌ను పరామర్శించారు.

పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం గురువారం ఆ సంఘ అధ్యక్షురాలు కైలా శ్రీవల్లి అధ్యక్షతననిర్వహించారు. ఈ సమావేశంలో గతంలో జరిగిన లోపాలను ప్రస్తావిస్తూ వాటి సవరణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రెండు నెలల్లో ప్రారంభమయ్యే రబీ సీజన్లో రైతులకు అందించాల్సిన స్వల్పకాలిక రుణాలు, అలాగే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ఇచ్చిన వ్యవసాయ రుణాలు వసూలు తదితర అంశాలతో పాటు సంఘ అభివృద్ధికి తీసుకోవాల్సిన విషయాలు పై చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వెలగం శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు తాతా రాంబాబు, సొసైటీ పరిధిలోని కూచిపూడి, పెదపూడి, యద్దనపూడి, బార్లపూడి, భట్ల పెనుమర్రులలోని సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

నేడు హాకీ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర -పమిడిముక్కల: రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి క్రీడా కారుల ఎంపిక ఈ నెల 29న పమిడిముక్కల ఉన్నత పాఠశాలలో జరుగుతుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల ఇ.వి.నారాయణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ సెక్రటరీ తోట అజయ్ కుమార్, నేషనల్ హాకీ ప్లేయర్ తిరుమూరి మురళి ఆధ్వర్యంలో అండర్14, అండర్17 బాలబాలికలను ఎంపిక చేస్తారని నారాయణ తెలిపారు.

రేపు అమృత మురళి గాత్ర సంగీత కచేరి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారి కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీ శనివారం సాయంత్రం శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) కళావేదికపై అమృత మురళి గాత్ర సంగీత కచేరి ఉంటుందని సమితి కార్యదర్శి సివి రావు తెలిపారు. హార్ట్ కేర్ సెంటర్, శ్రీ శివరామకృష్ణ క్షేత్రం ల సౌజన్యంతో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు విచ్చేస్తున్నట్లు తెలిపారు.

కుమార్తెను చంపి... తల్లి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ పరిధిలోని ప్రసాదంపాడులో ఘోరం జరిగింది. వివాహిత మహిళా మూడేళ్ల కుమార్తెను కేబుల్ వైర్‌తో గొంతుకు బిగించి హతమర్చింది. అనంతరం కత్తితో పీకకోసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ప్రసాందపాడుకు చెందిన జోజిరాణికు అరుణకుమార్‌కు ఏడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమార్తె జెర్సీ(3). అరుణకుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చిన అరుణకుమార్ మధ్యాహ్నం ఇంటికి ఫోన్ చేస్తే తీయడంలేదని తన బామరిదిని ఇంటికి పంపించాడు. ఇంటి తలుపులు వేసి ఉండటంతో తలుపులు పగలకొట్టి లోపలకి వెళ్లి చూడగా జెర్సీ మంచంపై మృతి చెంది ఉంది. పక్కనే తల్లి జోజిరాణి చనిపోయి ఉంది. కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని గుండెవిసేలా రోదించారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించండి

విశాలాంధ్ర-విజయవాడ : విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తూ లైన్ లాస్ లను తగ్గించుకుంటూ విద్యుత్ ప్రమాణాలను పెంచుకుంటూ వినియోగదారుల పిర్యాదులను వెంటనే పరిష్కరించాలంటూ సీపీడీసీఎల్ సీజీఎం ఓ అండ్ ఎం ప్లానింగ్ డి. సుబ్బారావు అన్నారు. విజయవాడ సర్కిల్ ఆఫీస్ లోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జరిగిన విజయవాడ టౌన్ డివిజన్‌లోని అన్ని విభాగాలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మీటర్ బిల్లింగ్ ను ప్రతినెలా నిర్ధారిత తేదీలలో పూర్తి చేయాలని, స్టాండర్డ్ ఆఫ్ పెర్ఫార్మన్స్ నార్మ్స్ (ఎస్ఓపీ నార్మ్స్) ప్రకారం నూతన సర్వీస్‌లు రిలీజ్ చేయాలని, వినియోగదారుల పిర్యాదులను నాలుగు గంటల లోపు పరిష్కరించాలని ఆదేశించారు. లేనియెడల ఆలస్యమునకు సంబంధిత అధికారులకూ, స్టాఫ్ కూ అపరాదరుసుము విధిస్తామని అధికారులను హెచ్చరించారు. అలాగే ప్రమాదలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బంది తమ పనితీరు మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో టౌన్ ఈఈ బి.వి. సుధాకర్, టీపీఎస్ఎస్ ఈఈ రవి కిషోర్, టౌన్ లోని అన్ని సబ్ డివిజన్ లలోని ఏడీఈ లు, ట్రాన్స్ఫార్మర్ ఎస్ పిఎం ఏడీఈ లు, ఏఈ లు, జేఈ లు, ఏపి ఓలు, జేఏఓలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-గంపలగూడెం : రాష్ట్ర ప్రభుత్వం తాగునీటికి అధిక ప్రాధాన్యమిస్తుందని అలానే సిమెంట్ రహదారులకు కూడా అధిక నిధులు మంజూరు చేస్తుందని తిరువూరు శాసనసభ్యులు కొక్కిలి గడ్డ. రక్షణ నిధి అన్నారు. ఆయన గురువారం నాడు మండల కేంద్రమైన గంపలగూడెం లో సిమెంట్ రోడ్లు, తాగునీటివసతి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అవసరమైన మేర నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు . లిగడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.40 లక్షలతో గంపలగూడెంలో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, తాగునీటి సౌకర్యం కు చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేసిన తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ. రక్షణ నిధి . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి ,ఎంపీపీ గోగులమూడి. శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కోట. సామ్యూల్, సర్పంచ్ కోట. పుల్లమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలుగా కాలువలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రపంచ మెరైనం సందర్భంగా గురువారం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా కాలువల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే శ్రీనివాస్, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ రుహుల్లా, నగర మేయర్ భాగ్యలక్ష్మి, వీఎంసీ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శ్రీశైలజారెడ్డి వీఎంసీ కార్యాలయం వద్ద కెనాల్ బండ్ కట్టపై ఉన్న పిచ్చి మొక్కలు, చెత్త వ్యర్ధాలను శుభ్రపర్చారు. ఈ సందర్భంగావారు బందరు, ఏలూరు, రైవస్ కాలువ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని పరి పరిశుభ్రంగా ఉంచుతున్న కమిషనర్‌ను అభినందించారు. నగరాన్ని చూస్తే కేరళ, ఇటలీ, పారిస్‌ను చూస్తున్నట్లు ఉందని పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ వరల్డ్ మారేటైన్స్ సందర్భంగా సముద్రాలు, నదులు, కాలువలను శుభ్రపర్చటం ముఖ్య ఉద్దేశం కాబట్టి మనకున్న కాలువలను శుభ్రర్చటం, బోట్ల సహాయంతో కాలువలను పరిశుభ్రం చేయటం జరుగుతోందని త్వరలో ఈ బోట్లను కమర్షియల్‌గా పర్యాటకంగా చేసేలా ప్రభుత్వాన్ని అనుమతులు కోరినట్లు తెలిపారు. నగర పౌరులు నివాసాల్లో వాడే మురికి నీటిని డ్రెయిన్లలో కలవ కుండా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కనెక్షన్ తీసుకుని కాలువలు కలుషితం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కాలువను కలుషితం చేయరాదని, కొన్ని గ్రామాలకు త్రాగునీరు కాలువల ద్వారానే వెళుతుందని తెలిపారు. మేయర్, డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ నగరం స్వచ్ఛ విజయవాడగా మారిందని స్వచ్ఛభారత్‌లో తొలి స్థానంలో మనల్ని మనం చూసుకోవాలని అందుకు ప్రజలు సహకరించి కాలువలు, విజయవాడ పరిసరాలను కలుషితం కాకుండా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఇటీవల కాలువల నుంచి 6వేల టన్నుల చెత్తను వెలికి తీసి కాలువలను పరిశుభ్రపర్చిన కమిషనర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, వీఎంసీ అదనపు కమిషనర్‌లు కేవీ.సత్యవతి, శకుంతల, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-గుడివాడ : పద్మభూషణ్ గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని గురు వారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయములో మునిసిపల్ కమీషనర్ వి.మురళీకృష్ణ గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

రచనల ద్వారా విశ్వమానవ సమానత్వం కోసం ఎంతగానో కృషిచేసిన గుర్రం జాషువా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. నవయుగ కవి చక్రవర్త జాషువా 128వ జయంతిని చల్లపల్లిలో డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ సదన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పెదపారుపూడిలో...

మహాకవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన పెదపారుపూడి ఎంపీడీవో కార్యాలయంలో వై రామకృష్ణ అధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వి నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎమ్మార్వో మాట్లాడుతూ జాషువా 36 గ్రంథాలు రచించినప్పటికీ గబ్బిలం 1941లో అంటరాని తనానికి సంబంధించిన కవిత్వం దేశంలోనే పేరు ప్రఖ్యాతలు జాషువాకు తెచ్చిపెట్టేయని అన్నారు. జాషువా చరిత్రను ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎన్ని కష్టాలైనా, నష్టాలైనా భరిస్తూ తమ బిడ్డలను జాగ్రత్తగా చదివించుకుంటే వారి భవిష్యత్తు బాగుంటుందని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఈ ఓ పి ఆర్ డి వంగ శ్రీనివాస్(వంశీ), ఎంపీడీవో ఏఓ రమణారావు, సీనియర్ అసిస్టెంట్ టి బేగం, జూనియర్ అసిస్టెంట్ స్వరూప్ కుమార్, రెవెన్యూ సిబ్బంది సూపరిండెంట్ వాణి, వీఆర్వోలు చాట్ల అజయ్ కుమార్, ఆనంద్ భూపతి, శ్రీనివాస్, అమర్నాథ్, జూనియర్ అసిస్టెంట్ మేఘన, తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-కంచికచర్ల: జిల్లా పరిషత్ సభ్యురాలిగా రూ. 20 లక్షల నిధులు తెచ్చి మండలంలోని నాలుగు గ్రామాల అభివృద్ధికి కృషి చేసినట్లు కీర్తి సౌజన్య తెలిపారు. జిల్లా పరిషత్ సభ్యురాలిగా ఎన్నికై రెండు సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా కంచికచర్ల లోని స్వగృహంలో నియోజకవర్గ మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ చరిత్ర లేని నన్ను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మరియు ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సహకారంతో రాజకీయ రంగం ప్రవేశం చేసినట్లు తెలిపారు. వారి సహకారంతో వీరులపాడు మండల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు.

పుస్తకాలంటే భగత్‌సింగ్‌కు అత్యంత ప్రేమ

భగత్‌సింగ్ జయంతి వేడుకల్లో సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): పుస్తకాలు అంటే భగత్ సింగ్‌కు అత్యంత ప్రేమతో ఉండేవారని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. 53వ డివిజన్ ఆధ్వర్యంలో చాపల మార్కెట్ సిపిఐ కార్యాలయం వద్ద భగత్ సింగ్ 116వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భగత్

సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 200 మంది స్కూలు విద్యార్థులకు పుస్తకాలు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ చిన్నప్పటి నుండి భగత్ సింగ్ లైబ్రరీలో విప్లవాలకు సంబంధించిన పుస్తకాలను ఆశక్తితో చదివి గొప్ప పాఠకుడుగా

నిలిచాడన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులంతా బాగా చదివి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కొరగంజి దుర్గాంబ, ఏఐవైఎఫ్ మాజీ నగర అధ్యక్షులు కొట్టు రమణా రావు, స్థానిక నాయకులు కే అప్పారావు, బి.సత్యనారా యణ స్థానిక కార్యకర్తలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో:

లెనిన్ భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రసంగించారు.

38వ డివిజన్‌లో :

ఏఐవైఎఫ్ 38వ డివిజన్ ఆధ్వర్యంలో విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ కొరగంజి శేఖర్ బాబు కార్యాలయం వద్ద భగత్ సింగ్ జయంతి కార్యక్రమంలో నగర యువజన అధ్యక్షులు కంచర్ల భార్గవ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు(వెంకీ) ఆర్ రాంబాబు, వెంకటేష్, పంచదార్ల విశాల్, ఓంకార్, సంజయ్, సీపీఐ 38వ డివిజన్ కార్యదర్శి కంచర్ల నాగేశ్వరరావు, స్థానిక సీనియర్ నాయకులు డి సింహాచలం, కోటా రాంబాబు, ఎస్కే సంసుద్దీన్, అహ్మద్ అలీ, ఎర్రసాని జోసఫ్, వి గోపి, తదితరులు పాల్గొన్నారు.

47 డివిజన్ ఆధ్వర్యంలో:

కలర్ ఆస్పటల్ వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు డివి రమణబాబు పూలమాలలు వేసి నివాళులర్పించి,మాట్లాడారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్.కె నజీర్, షేక్ హుస్సేన్, షేక్ నజీర్, షేక్ జానీ, షేక్ ఖాజావలి, షేక్ ఖాసిం, షేక్ అల్లాబక్షు, షేక్ జమాల్, జి భాస్కరరావు, షేక్ జిలాని, షేక్ ఫరీద్, నర్రా యోహాన్, ఎండి షాహిద్ జమాల్, షేక్ మహబూబ్ సాహెబ్, షేక్ షబ్బార్, షేక్ వలి, ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

48వ డివిజన్‌లో:

సీపీఐ ఆధ్వర్యంలో సొరంగం వద్ద ఉప్పలపాటి రామచంద్ర రాజు కార్యాలయంలో సీపీఐ స్థానిక నాయకులు బెవర

శ్రీనివాసరావు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు డివి రమణబాబు మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్వీ రమణ రాజగిరి హేమంత్, పిళ్ళ నారాయణ, పి నాగరాజు, ఎస్ కే జానీ, ఆర్ నాగేశ్వరరావు, జి భాస్కర్

తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 49, 50వ డివిజన్ ఆధ్వర్యంలో:

కొత్తపేట ప్రగతి విజ్ఞాన సమితి వద్ద జరిగిన కార్యక్రమంలో సందర్భంగా నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం

భగత్ సింగ్ దేశ సేవలను కొనియాడుతూ భార్గవ మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి రవి, ఉపాధ్యక్షులు చెక్క వర్మ, కమిటీ సభ్యులు, తిరుమల శెట్టి త్రినాథ్, కర్రీ రాజేష్, ఉమామహేశ్వరరావు, సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, బి రామకృష్ణ, వి రంగారావు, నాగేశ్వరరావు, బి రాంబాబు, జిర్రా లాజర్, సుభాని అప్పారావు, పి చిన్న తదితరులు పాల్గొన్నారు.

58వ డివిజన్‌లో:

ఏఐవైఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో హెూచిమన్ భవన్ వద్ద భగత్ సింగ్ ఫోటో కి సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె వి భాస్కరరావు పూలదండ వేసి నివాళులు అర్పించి, భాస్కరరావు మాట్లాడారు. అనంతరం కృష్ణ హెూటల్ సెంటర్ లో ప్రజలకు స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ యువజన సమాఖ్య అధ్యక్షులు పి నాగరాజు, కోశాధికారి సాయికుమార్, సీపీఐ నాయకులు ఎన్ లక్ష్మీనారాయణ, టి బ్రహ్మాజీ, ఎం గురునాధం, కంది ఆదినారాయణ, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 60, 61వ డివిజన్లలో...

శాంతినగర్ భగత్ సింగ్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘననివాళి అర్పించి, వికలాంగులకు, మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ 61వ డివిజన్ కే రామరాజు, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అయ్యప్ప, ఆంజనేయులు, 61వ డివిజన్ ఏఐవైఎఫ్ కార్యదర్శి కార్తీక్ కుమార్, 60వ డివిజన్ సీపీఐ కార్యదర్శి పాపారావు, సహాయ కార్యదర్శి సింహాచలం, ఏఐవైఎఫ్ డివిజన్ కార్యదర్శి యు.దుర్గాప్రసాద్, అధ్యక్షుడు. కోటయ్య, సీనియర్ నాయకులు రైల్వే ప్రసాద్, 58వ డివిజన్ సీపీఐ నాయకులు ఆదినారాయణ, 61 వ డివిజన్ సహాయ కార్యదర్శి కన్నయ్య, ఏపీ ప్రజానాట్యమండలి కార్యవర్గ సభ్యులు ఎస్ కే భాష, సీనియర్ సీపీఐ నాయకులు అప్పారావు, యువజన సమైక్య నాయకులు పాల్గొన్నారు. 6వ డివిజన్‌లో: మొగల్రాజురం రావిచెట్టు సెంటర్ వద్ద ఏఐవైఎఫ్ 6వ డివిజన్ కార్యదర్శి కాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు భగత్‌సింగ్ చిత్రపటానికి

పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు అప్పురబోతు రాము, 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, ఏఐవైఎఫ్ అధ్యక్షులు దిబ్బిడి శివ, డివిజన్ నాయకులు ఎన్.పాపునాయుడు, కె.కొండ, 24వ డివిజన్ కార్యదర్శి

కరుణాకర్, రంగా శ్రీను, ఏఐవైఎఫ్ నాయకులు బర్రె రాజా, కె.విజయ్ ప్రకాశరావు, కాళ్ల అప్పల రాజు, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో:

చలసాని నగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవ్ వద్ద జరిగిన

కార్యక్రమంలో సీపీఐ 17, 18 డివిజన్ శాఖల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, ప్రసంగించారు. సీపీఐ 17వ డివిజన్ కార్యదర్శి ఎస్‌కె.సుభానీ, 18వ డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, ఏఐవైఎఫ్ 18వ డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె.నజీర్,

కోశాధికారి వేడెబోయిన వెంగళరావు, నాయకులు ఉస్తేల రాహేల్‌బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7వ డివిజన్‌లో:

7వ డివిజన్ శాఖ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బోయపాటి మాధవరావు గ్రంథాలయం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర

కార్యదర్శి లంకా గోవిందరాజులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు అప్పురుబోతు రాము, 7 డివిజన్ కార్యదర్శి పూసర్ల లక్ష్మణరావు, 7వ డివిజన్ అధ్యక్షులు బుద్ధ ప్రవీణ్ కుమార్,నగర సహాయ కార్యదర్శి గుంజ క్రాంతి కుమార్, స్థానిక నాయకులు కొల్లు సాయి, తోట అంజిబాబు, కంచర్ల ప్రసాద్, పూసర్ల

రామకృష్ణ, దాసపల్లి సాయి, బందారు వరాలు, కొల్లి రమణ, సిహెచ్ నానాజీ, దిబిడి లవ్వా, మాణిక్యరావు, పి నూకరాజు, దిబ్బిడి శివ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో:

వాంబేకాలనీలోని గాయత్రి పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భగత్‌సింగ్ జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అయ్యప్ప, నాయకులు భార్గవ్, నరేష్, రాకేష్ తదితరులు

పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 46వ డివిజన్‌లో:

కనకయ్య అప్పారావు గ్రంథాలయం వద్ద భగత్ సింగ్ 116వ జయంతి కార్యక్రమం నిర్వహించారు భగత్ సింగ్ చిత్రపటానికి యువజన కార్యదర్శి మోహన్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సీపీఐ డివిజన్ కార్యదర్శి కుర్ర శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గణేష్ యువజన అధ్యక్షుడు అనిల్ కుమార్ మహిళా సమాఖ్య నాయకురాలు దుర్గాసి రమణమ్మ, పి రామకృష్ణ లక్ష్మణరావు పి హరీష్ కుమార్, ఈశ్వర్, దుర్గారావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

3, 4, 5 డివిజన్లలో...

సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు 3, 4,5, డివిజన్లో శాఖల ఆధ్వర్యంలో విజయనగరం కాలనీ చలసాని యువజన కార్యాలయం నందు భగత్ సింగ్ చిత్ర పటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవైఎఫ్ నగర్ కార్యదర్శి లంకా గోవిందరాజులు సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు, 3వ డివిజన్ కార్యదర్శి కొండేటి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బంగారు రంగారావు, తాడిచెట్టి సత్యనారాయణ, రాజా, యార్లెస్ , తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ప్రజాసమస్యలపై జరిగే ఉద్యమాల్లో యువత ముందుండాలి

విశాలాంధ్ర-విజయవాడ(తిరువూరు) : సర్దార్ భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాల్లో యువత ముందుండాలి సీపీఐ ఎన్టీఆర్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 116వ జయంతిని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు భారత కమ్యూనిస్టు పార్టీ సుంకర వీరభద్ర భవన్‌లో జరిగింది. యువజన సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే సుభాని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు తూము. కృష్ణయ్య తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల మీరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ భారతదేశాన్ని దాస్యశృంఖలాల నుంచి విముక్తి కోసం అసమాన పోరాటం చేసిన యోధుడు భగత్ సింగ్ అని అన్నారు.1923 లో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీలో చేరి అనేకమంది యువతను భారత దేశ స్వతంత్రంలో పోరాడే విధంగా ప్రేరేపణ చేశాడని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత అనేక ఉద్యమాల్లో పాల్గొనాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అయినాల ముత్తయ్య, బాణాల అశోక్, పల్లపు మురళి, బత్తుల. వెంకటేష్, సత్యం, ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాట యోధుడు భగత్‌సింగ్

కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుల్లో భగత్‌సింగ్ ఒకరిని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. షహిద్ భగత్‌సింగ్ 116వ జయంతిని పురస్కరించుకొని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ గురువారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి దేశ విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి ఉరికంబ మెక్కిన ఆయన త్యాగరీతి మరువలేనిదన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపైన వాటి పరిష్కార మార్గాలపైన 23 ఏళ్ల చిరుప్రాయంలోనే భగత్‌సింగ్‌కున్న అవగాహన అబ్బురపరుస్తుందన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రతిభాశీల విప్లవకారుల్లో ఆయన ఒకరన్నారు. భారత్, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహార దీక్షచేసి భగత్‌సింగ్ అందరి మద్దతును కూడగట్టారన్నారు. నాటి స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా యువతను ప్రేరేపించే విధంగా ఆయన స్వామ్యవాద సిద్ధాంతం దోహద పడిందన్నారు. నేటికీ మన యువత భగత్‌సింగ్ నుండి ఎంతో స్ఫూర్తిని పొందుతున్నారన్నారని పేర్కొన్నారు.

అనుమానంతో భార్యను చంపేశాడు

విశాలాంధ్ర-వీరులపాడు: భార్యపై అనుమానంతో భర్త అత్యంత కిరాతకంగా గొడ్డలితో నరికి చంపిన ఘటన వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అనుమానం పెనుభూతంలా విచక్షణ కోల్పోయి నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన మేడి నళిని తన మేనమామ చందర్లపాడు మండలం తొర్లపాడు గ్రామానికి చెందిన మేడి వెంకటేశ్వరరావు తో 18 సంవత్సరాల క్రితం వివాహం జరగగా జుజ్జూరు గ్రామంలోని నివాసం ఉంటున్నారు. మేడి వెంకటేశ్వరరావు తన భార్య వేరొకరితో అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో తరచూ గొడవ పడుతూ ఉండేవాడని,బుధవారం రాత్రి ఇదే విషయంలో భార్యాభర్తల మధ్య తీవ్రవాగ్వాదం జరిగిందని, బుధవారం రాత్రి మృతురాలు నళిని(35) ని నిద్రిస్తున్న సమయంలో భర్త వెంకటేశ్వరరావు గొడ్డలితో నరికి హత్య చేసినట్లుగా మృతురాలు తల్లి ఆకుల పద్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు కలరు. నిందితుడు వెంకటేశ్వరరావు ఒక ప్రైవేట్ కంపెనీ నందు కూలి పనికి వెళ్తున్నాడు. నిందితుడు పోలీసులు అదుపులో ఉన్నాడు.

ఆగని సెల్ స్నాచింగ్‌లు

విద్యార్థి సెల్‌ఫోన్ లాక్కువెళ్లిన దుండగులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఒంటరిగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడుస్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త. దుండుగులకు టార్గెట్ కావచ్చు. ఆండ్రాయిడ్ ఫోన్‌లు వాడేవాళ్లకు ఈ వార్నింగ్. ఇటీవల విజయవాడలో సెల్‌ఫోన్ స్నాచర్లు చెలరేగుతున్నారు. చేతిలో స్మార్ట్ ఫోన్ చూసుకుంటూ వెళ్లేవారి నుంచి దాన్ని స్వాహా చేసేస్తున్నారు. రోడ్డు పై వెళ్తూ సెల్‌ఫోన్ మాట్లాడుతున్న వ్యక్తుల చెవి దగ్గర ఉన్న ఫోన్‌ను లాగేసుకొని క్షణాల్లో తుర్రుమంటున్నారు. తాజాగా డిగ్రీ విద్యార్థి సెల్ ఫోన్‌ను గుర్తుతెలియని దుండగులు లాక్కెళ్లారు. ఈ ఘటన గురువారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. విశాఖపట్నంకు చెందిన బాలమణికంఠ(20) హాస్టల్ ఉంటూ మొఘల్‌రాజ్‌పురంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతూ పీవీపీ మాల్‌లో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నాడు. రాత్రి మొఘల్‌రాజ్‌పురంలో నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో వెనుక నుండి గుర్తుతెలియని ఇద్దరు దుండగులు ఫోన్ లాక్కెళ్లారు.దీంతో బాధితుడు మాచవరం పోలీసులను ఆశ్రయించాడు.

యువకుడి అనుమనాస్పద మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన గురువారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంకు చెందిన కే.వినయ్(32) మొఘల్‌రాజ్‌పురంలోని ఓ హాస్టల్ ఉంటూ ఎస్సై కోచింగ్ తీసుకుంటున్నాడు. ఈనెల 27వతేదీన రాత్రి భోజనం కోసం తోటి విద్యార్థులు నిద్రలేపారు. స్పృహలేకుండా ఉండటంతో వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మరణించినట్లు నిర్ధారించారు. ఈ మేరుకు మాచవరం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి చెందింది. ఈఘటన గురువారం విజయవాడ గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధునగర్ ఇందిరా కాలనీకి చెందిన మేరీ(65) ఒంటరిగా నివాసముంటుంది. చర్చికి వెళ్లేందుకు స్థానికులు ఇంటికి వెళ్లి తలుపులు కొట్టిన తీయలేదు. దీంతో కిటికీలోని నుంచి చూస్తే కిందపడిపోయి కనిపించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు పగలకొట్టి చూసేసరికి మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఈనెల 29న విజయవాడ విద్యాధరపురం ఆర్టీసీ డిపో సమీపంలోని మినీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం 5వ విడత వైఎస్ఆర్ వాహన మిత్ర స్కీం విడుదల కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతున్న సందర్భంగా గురువారం మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే వీ.శ్రీనివాసరావు, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి మినీ స్టేడియం స్థలాన్ని పర్యవేక్షించి సభా ప్రదేశం, పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కృష్ణా బ్యారేజి నుండి విద్యాధరపురం ఆర్టీసీ డిపో స్టేడియం దాకా రోడ్లు ఏర్పాట్లు పురోగతిని పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా ఏర్పాటు చేసిన మొక్కలను పరిశీలించి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు, ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడటంతో పాటు ఎలాంటి పారిశుధ్యం లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. స్టేడియం చుట్టూ ఉన్న ప్రధాన అంతర్గత రోడ్లులో పారిశుధ్య నిర్వహణ విధానం, సైడ్ డ్రెయిన్స్‌లో మురుగునీటి పారుదలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పీ.రత్నావళి, ఈఈ నారాయణమూర్తి, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ : రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ సెంట్రల్ వారు ప్రతి నెలా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా ఈ నెల యూత్ సర్వీసెస్ గుణదల విజయ్‌మేరి స్కూల్‌లో సెప్టెంబరు 27 నుండి 28 తేదీలలో నిర్వహించారు. విజయవాడలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ , త్రో బాల్ , కోకో , చదరంగం , షాట్ పుట్ లాంటి అనేక ఆటల పోటీలు నిర్వహించారు. త్వరలో ఒక సభను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతీ ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మున్వర్ బేగ్, సభ్యులు పీవైఎన్ రావు, ఎన్.కృష్ణారావు, జీసీ పద్మదాస్ పాల్గొన్నారు.

మిలాద్-ఉన్-నబీ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం విజయవాడ వన్‌టౌన్‌లో ముస్లింలు మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పంజా సెంటర్ నుంచి కళేశ్వరరావు మార్కెట్ వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని పలువురు ముస్లీం పెద్దలు గుర్తు చేశారు. వారి మార్గంలో పయనిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్ధకం చేయాలని కోరారు. పంజా సెంటర్ నుంచి కాళేశ్వరరావు మార్కెట్‌లోని జుమ్మ మసీద్ వరకు ర్యాలీ జరిగింది. మసీద్‌లో చిన్నారులు, పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ మహ్మద్ ప్రవక్తను స్మరించుకున్నారు. పలువురు అన్నదానం చేశారు.

గడువులోగా అర్జీలు పరిష్కరిస్తున్నాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో 2వ దశలో రీ సర్వే ప్రక్రియలో భూ హక్కు పత్రాలను పెండింగ్ లేకుండా పంపిణీ చేస్తున్నామని, జగనన్నకు చెబుదాం-1902లో నమోదవుతున్న ఆర్జీలను గడువులోగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కేఎస్.జవహర్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ గురువారం పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి ఇప్పటి వరకు జిల్లాలో మొదటి దశలో 14 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి కాగా, ఆయా గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్, భూ హక్కు పత్రాల పంపిణీ పూర్తి చేశామన్నారు. 2వ దశ రీ సర్వేలో 15 గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా 7 గ్రామాల్లో 8,638 సరిహద్దు రాళ్ళు నాటామని, మిగిలిన 4,330 సరిహద్దు రాళ్ళు పాతటం పూర్తి చేస్తామన్నారు. భూహక్కు పత్రాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తున్నామని ఇప్పటికే 2,190 భూ హక్కు పత్రాల పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. 3వ దశ రీ సర్వేలో జిల్లాలోని 100 గ్రామాల్లో గ్రౌండ్ టూతింగ్, వ్యాలిడేషన్ ప్రక్రియ ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి పూర్తి చేస్తామన్నారు. జగనన్నకు చెబుదాం-1902 కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధ, శుక్రవారాల్లో మండల కార్యాలయాల్లో గ్రీవెన్స్ నిర్వహించి అర్జీదారులు స్వీకరిస్తున్నామన్నారు. జిల్లాలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వచ్చిన 45 అర్జీలలో 9 అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించామని, మిగిలిన అర్జీలను గడువులోగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. మే 9 నుండి ఇప్పటి వరకు జిల్లాలో స్పందన, తదితర మార్గాల ద్వారా 6,639 అర్జీలు రాగా 5,613 పరిష్కరించామని, మిగిలిన వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2వ తేది వరకు, అక్టోబర్ 1న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, అంగన్ వాడీ, కాలువ గట్లు, చెరువులు, రహదారుల ఇరువైపుల చెత్తను తొలగించి శుభ్రపర్చే కార్యక్రమాన్ని ఎస్‌హెచ్‌జీ గ్రూపులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్ల సహకారంతో నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జేసీ డా.పీ.సంపత్‌కుమార్, డ్వామా పీడీ జే.సునీత, పంచాయతీరాజ్ ఇఇ కె.వెంకటేశ్వరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్.నాగమణిమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎస్‌వీ.రమణ, ఏడీ సర్వే కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్ గుంటూరు జిల్లా, గుంటూరు పట్టణ బ్రాడీపేట వాస్తవ్యులు **Andhra Evangilical Luthern Church, Represented by Kollabathula Fredrick Paradesi Babu** వారి సంజాయిషీ పొంది యీ ప్రకటన ద్వారా యావత్ ప్రజానీకానికి తెలియజేయునదేమనగా,

కృష్ణాజిల్లా, విజయవాడ వాస్తవ్యులు, ఫ్లాట్ నెం. 101, పి.వి.పి. సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్, పద్మ గ్రాండ్ నివాసి అయిన కొత్త రాజశేఖరరావు గారి భార్య శ్రీమతి నీలిమ గారికి చెందిన ఈ దిగువ సుదహరించిన ఆస్తిని, నా క్లయింటు ఎగ్రిమెంటు ద్వారా కొనుగోలు చేయుచున్నందున సదరు శ్రీమతి కొత్త నీలిమ తెలియచేసిన విధముగా వారికి మాత్రమే సదరు ఆస్తిపై పూర్తి యాజమాన్యపు హక్కులు కలిగి యున్నారనియు మరెవరికి ఎట్టి అన్యాక్రాంతములు, తాకట్లు, డిపాజిట్లు, కోర్టు జప్తులు లేవని వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో వుంది వున్నదని తెలియజేసినందున నా క్లయింటు సదరాస్తిని, కొనుగోలు చేయుచున్నందున ఎవరికైనా ఎట్టి హక్కులు కలిగివున్నయెడల, తాకట్టు మరి యేయితర హక్కులు కల్గియున్నయెడల యీ తేదీ నుండి 10 రోజులలో నా క్లయింటుకు గానీ, యీ దిగువ అడ్రస్సు వారికి గానీ రిజిష్టరు పోస్టుద్వారా వ్రాత పూర్వకముగా తెలియపరచగలరు. లేనిచో నా క్లయింటు సదరాస్తిని, కొనుగోలు చేసిన దాఖలా ఎట్టి క్లయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ జాయింటు రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ, గుణదల గ్రామమునకు చెంది కొత్త రాజశేఖరరావు గారి భార్య నీలిమ గారికి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగిన స్థిరాస్తి : ఆర్.ఎస్. నెం. 294/2లో 711.6 చ॥ గ॥ లేక 595 చ॥మీ॥ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వున్న ఖాళీ నివేశన స్థలము. తూర్పు : 10.0 అడుగుల వెడల్పు గల 2వ అయిటంలోకి వెళ్ళు ఉమ్మడి దారి, దక్షిణం : Crematoriumకి చెందిన ఆస్తి, పడమర : కోనేరు కృష్ణారావు వగైరాల భూమి, ఉత్తరం : వెలగపూడి ఉషశ్రీ గారి ఆస్తి.

Vijayawada, Dt. 25-09-2023

SISTLA HANUMANTH PRASAD, B.COM, LL.B.
ADVOCATE
#29-27-16A, Suryanarayana Street
Suryaraopet, Vijayawada-520002.

సామాజిక చైతన్య ఉద్యమకారులు జాషువా

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మహాకవి గుర్రం జాషువా గొప్ప సామాజిక చైతన్య ఉద్యమకారునిగా చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ప్రముఖ రచయిత, కవి, సాహితీకారుడు, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతి సందర్భంగా స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న జాషువా కాంస్య విగ్రహానికి కలెక్టర్ గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతలు లేని సమాజ నిర్మాణానికి పిరదౌసి, గబ్బిలం వంటి ప్రసిద్ధి చెందిన రచనలతో ప్రజల ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చారన్నారు. మహాకవి గుర్రం జాషువా జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని, ఆయన స్ఫూర్తిగా ప్రజలంతా ఐకమత్యంతో మెలగాలని కోరారు. 1895వ సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీ పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాత్రగడ్డపాడులో గుఱ్ఱం వీరయ్య, లింగమ్మ దంపతులకు జన్మించారన్నారు. చిన్నతనం నుంచి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేదని, బొమ్మలు గీయడం, పాటలు పాడడం చేసేవాడిని, ఆయన 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాశారన్నారు. రుక్మిణి కళ్యాణం, కోకిల, ధ్రువ విజయం, గబ్బిలం, ఫిరదౌసి, ఖండకావ్యాలు తదితర అనేక రచనలు చేశారని, కవితా విశారద, కవికోకిల, నవయుగ చక్రవర్తి, విశ్వకవి సామ్రాట్‌గా బిరుదులు పొంది ప్రసిద్ధికెక్కటంతో పాటు రెండవ ప్రపంచ యుద్ధం కాలంలో యుద్ధ ప్రచారకుడిగా పని చేశారని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రంలో జన్మించిన అతి గొప్ప వ్యక్తుల్లో గుర్రం జాషువా ఒకరని, కడు పేద కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయికి గుర్తింపు పొందిన మహనీయుల్లో జాషువా చాలా గొప్పవాడని, ఆయన్ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

1న వృద్ధుల దినోత్సవ సభ

విశాలాంధ్ర-విజయవాడ : ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1 ఆదివారం ఉదయం 10 గంటలకు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ , వృద్ధుల, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ జిల్లా నిర్వహణలో నగరంలోని స్వాతంత్ర్య సమరయోధుల సంఘం భవనం నందు సభ జరుగుతుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్, ఎమ్మెల్యేలు ఇతర ప్రముఖులు పాల్గొంటున్న సభలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వృద్ధులను సత్కరిస్తారని పేర్కొన్నారు.

మోచీ షూస్ నుంచి ఎడబ్ల్యు'23 కలెక్షన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మెట్రో బ్రాండ్ లిమిటెడ్ నుంచి ఉన్న అద్భుతమైన ఉత్పత్తి మోచి షూస్, ఇప్పుడు మోచి నుంచి ఆటమ్న 2023కు సంబంధించిన సరికొత్త కలెక్షన్ ను అందించింది. మోచి షూస్ ప్రతీ సందర్భానికి తగ్గట్లుగా అనుగుణంగా రూపొందించబడ్డాయి. స్టైలిష్ స్నీకర్ల నుండి సొగసైన ఫార్మల్ వేర్, పండుగ హీల్స్, స్టాండ్‌అవుట్ పార్టీ వేర్ ఆప్షన్‌ల వరకు, మోచి షూస్ నేటి యువత జీవితంలోని వివిధ కోణాలను తీర్చగల విభిన్న స్టైల్స్ ను అందిస్తుంది. ఈ సందర్భంగా మెట్రో బ్రాండ్స్ ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ దీపికా దీప్తి మాట్లాడుతూ, మోచి షూస్ స్పాంటినటీ, ప్రతీ క్షణం మనదే అన్న సారాంశాన్ని అందిస్తుందని అన్నారు. సరికొత్త ఎడబ్ల్యు'23 కలెక్షన్ దేశవ్యాప్తంగా ఉన్న 218 మోచి స్టోర్స్ తో పాటు ఆన్ లైన్ లోనూ అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

సోనీ నుంచి డబ్ల్యుఎఫ్-1000ఎక్స్ఎం5 ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తాజాగా విడుదల చేసిన సోనీ యొక్క డబ్ల్యుఎఫ్-1000ఎక్స్ఎం5 నిజమైన వైర్‌లెస్ ఇయర్‌బడ్‌ల ఆవిష్కరణతో నూతన స్థాయి నైపుణ్యాన్ని ఆస్వాదించండి. అత్యున్నత ప్రశంసలు పొందిన 1000ఎక్స్ సిరీస్ యొక్క శ్రేష్ఠతకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఈ అత్యాధునిక మోడల్ పరిపూర్ణతను పునర్నిర్వచిస్తుంది. అసమానమైన నాయిస్ క్యాన్సిలేషన్, మెరుగైన రీతిలో లీనమయ్యే సౌండ్ ఎక్స్‌పీరియన్స్, ఇప్పటి వరకు సోనీ యొక్క అత్యంత అసాధారణమైన కాల్ క్వాలిటీని అందిస్తుంది. డబ్ల్యుఎఫ్-1000ఎక్స్ఎం5 మీకు, మీ ట్యూన్‌లకు మధ్య సౌకర్యవంతమైన కనెక్షన్‌ని సృష్టిస్తుంది కాబట్టి, సంగీతంలో లీనమైపోవచ్చని సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్ పేర్కొన్నారు.

అతిపెద్ద కార్డియాక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అపోలో హాస్పిటల్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పరిమాణం, ఫలితాలు, సంక్లిష్టత, వైవిధ్యం, యాక్సెస్ పరంగా భారతదేశంలో అతిపెద్ద కార్డియాక్ కేర్ ప్రోగ్రామ్‌గా ప్రపంచంలోని ప్రముఖ కార్డియాక్ ప్రోగ్రామ్‌లలో ఒకటిగా తన స్థానాన్ని ప్రపంచంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ అయిన అపోలో ప్రకటించింది. అపోలో అసమానమైన క్లినికల్ ఎక్సలెన్స్ అనేది మూడు లక్షల యాంజియోప్లాస్టీలు, రెండు లక్షల కార్డియాక్ సర్జరీలు, పూర్తి స్పెక్ట్రమ్ కార్డియాక్ కేర్ సేవలను అందించిన విస్తృతమైన అనుభవంతో నిర్మించబడింది. అపోలో హాస్పిటల్స్ లోని కార్డియాక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అనేది సంస్థ నాయకత్వం, అత్యాధునిక సౌక ర్యాలు, అసాధారణమైన వైద్య బృందం, అద్భుతమైన సాంకేతికతలకు నిదర్శనంగా నిలుస్తుంది. 375 పైగా కన్సల్టెంట్‌లతో 38 ఆసుపత్రులతో విస్తరించి ఉన్న అపోలో భారతదేశంలో మొదటి కార్పొరేట్ హాస్పిటల్ గ్రూప్, కార్డియోవాస్కులర్ సైన్సెస్ కోసం అతిపెద్ద ప్రైవేట్ టెరిటయరీ సంరక్షణ సంస్థ. అంతర్జాతీయ ప్రమాణాలు, సరసమైన ధరల వద్ద తిరుగు లేని విధంగా సేవలను అందించడంతో పోలిస్తే అత్యుత్తమ ఫలితాల కోసం ఇది ప్రపంచవ్యాప్తంగా రోగులను ఆకర్షిస్తోంది.

జీ తెలుగు సరికొత్త సీరియల్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : అక్టోబర్ రెండో తేదీ నుంచి జీ తెలుగులో ఆసక్తికర కద కథనంతోఅత్తాకోడళ్ల మధ్య సాగే సరికొత్త సీరియల్ సీతే రాముడి కట్నం సీరియల్ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రసారమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీరియల్లో అత్తాకోడళ్ల మధ్యనున్న ప్రత్యేకమైన బంధాన్ని కొత్తకోణంలో చూపించనున్నామన్నారు. ఈ సీరియల్లో సీతగా వైష్ణ వి. రామ్ సమీర్ నటిస్తున్నారనీ,మహాలక్ష్మిగా మంజుల పరిటాల నటించడం విశేషమన్నారు. ఇక, సీత తండ్రి శివకృష్ణ పాత్రలో ప్రముఖ నటుడు ఇంటూరి వాసు కనిపించనున్నారని తెలిపారు. సీతే రాముడి కట్నం సీరియల్ ప్రారంభంతో మిగతా సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయని వివారించారు.

వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తున్న జగన్ : అనూష

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): వ్యవస్థలను చిన్నభిన్నం చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని జనసేన 42 డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధికారులు రాబోయే రోజుల్లో వాళ్లలో వాళ్లే కొట్టుకునే రోజులు రానున్నాయని తెలిపారు. ఎంతో కష్టపడి చదువుకొని మరెంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి, మంచి ఉద్దేశంతో ఉద్యోగం చేయాలని అనుకుంటున్న ప్రభుత్వ ప్రతి అధికారిని జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం వాడుకుంటున్నారన్నారు. సీఎం కుర్చీ మీకు శాశ్వతమా..? మీకోసం అధికారులు ఇబ్బందులు పడాలా..? ప్రజాస్వామ్య హక్కులు కాపాడరా..? ప్రజలకు రక్షణ కల్పించరా..? అని పలు ప్రశ్నలు సంధించారు. టీచర్లు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, అంగన్వాడీ టీచర్లు, ఆర్టీసీ ఎంప్లాయిస్, అన్ని ప్రభుత్వ వ్యవస్థలలో మీ మీద ఉన్న వ్యతిరేకత ప్రజలకు అర్థమైందన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మేము, జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ బ్యానర్లు పెడితే టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్పొరేషన్ అధికారులు, పోలీసుల్ని అడ్డం పెట్టుకొని మూడు గంటల్లో బ్యానర్లు అన్నిటిని తొలగించటం దుర్మార్గమన్నారు. జగన్ మీకు బ్యానర్లు కనపడతాలేదా ...? లేకపోతే మీరు నిద్రపోతున్నారా...? మూడు రోజులు ముందు నుంచి బ్యానర్లు కడుతున్నారు.... లేకపోతే మీరే దగ్గరుండి కట్టిస్తున్నారా...? అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీకి మరొక న్యాయమా...? అని ప్రశ్నించారు. అధికారులా..? లేక వైఎస్ఆర్సీపి పార్టీ కార్యకర్తలా ...? మీ మనస్సాక్షిని ప్రశ్నించుకోండి అన్నారు. దుర్మార్గపు పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి పశ్చిమ నియోజకవర్గం రావడానికి ఎటువంటి అర్హత లేదన్నారు.

భగత్‌సింగ్ 116వ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): 47 వ డివిజన్ జనసేన ఆధ్వర్యంలో చిట్టి పార్క్ ఎదురు కార్యాలయం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు వేంపల్లి గౌరీ శంకర్, కార్యకర్తలు పడాలి రాంబాబు, బసవ ప్రసాదు, పార్వతమ్మ, రాములు, నాగేశ్వరరావు, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా రగ్బీ జూనియర్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : అక్టోబర్ 1,2 తేదీల్లో కర్నూల్ లో జరిగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అంతర జిల్లాల జూనియర్ రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లను గురువారం ఎంపిక చేసినట్టు అసోసియేషన్ కార్యదర్శి ఎన్.చంద్ర కళ తెలిపారు.విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన ఎంపికలో సుమారు 55 మంది హాజరైనట్టు ఆమె తెలిపారు.

బాలుర జట్టు.. కె.రాహుల్,ఎల్.మురళి దర్, యు.వెంకటరమణ,,(వికాస్ కళాశాల,నున్న),పి. యశ్వంత్ కుమార్(లయోలా కళాశాల), జి.బిళ్ళ హరి సాయి బాబు(శ్రీ చైతన్య,భవనిపురం),ఎం. లక్ష్మీ నారాయణ(కె బి ఎన్ కళాశాల), వై.జిక్రి రెడ్డి,అభిషేక్, టి.రాజమౌళి, జి అమర్ సుభాష్(జడ్ పి నున్న),ఎం. హర్షిత కుమార్(ఉంగుటూరు),ఎం. దుర్గా ప్రసాద్ (విజయవాడ), కె. సుగుణ రావు (కోచ్), ఎం వి సత్య ప్రసాద్ (మేనేజర్)

బాలికల జట్టు

డి.చిన్ని,(ఎస్ అర్ ఆర్,విజయవాడ), జి. గంగా భవాని(శ్రీ చైతన్య),ఎస్.కీర్తన , ఓ.సుధారాణి, వై నందిని(ఉంగుటూరు) టి. హారిక(యునైటెడ్ హోటల్ మేనేజ్మెంట్),వి గీతాశ్రీ (ప్రభుత్వ జూనియర్ కళాశాల,కృష్ణలంక) , జి రమ్యశ్రీ(చైతన్య భారతి,జంక్షన్), కె.దివ్య,డి.శరణ్య, ఏ.విధ్యా రాణి,ఎస్.లిఖిత(నున్న), టి. శ్రీలత (కోచ్), క్రాంతి (మేనేజర్)

బాబు అక్రమ అరెస్టుపై టీడీపీ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

విశాలాంధ్ర- కంచికచర్ల: టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో స్థానిక చెవిటికల్లు సెంటర్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు దేశం జనసేనకార్యకర్తల నాయకులతో కలిసి కోగంటివినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడవటం లేదని రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని కోగంటి ఎద్దేవ చేశారు. సరైన ఆధారలు లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును అరెస్టు చేయించడం చాలా దారుణం అన్నారు. ఈ అరెస్టుకు వైసిపి ప్రభుత్వం త్వరలో తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉన్నదని కోగంటి పేర్కొన్నారు. అనంతరం దేశం జనసేననాయకులు ఫ్లెక్సీలు చేత పూని కొద్దిసేపు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వార్డ్ మెంబర్ గుత్త ఓంకార్, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, నంబూరు నాగేశ్వరరావు, పేరకలపాడు సర్పంచ్ నియోజకవర్గ మహిళా కార్యదర్శి మన్నే సాత్విక, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణ, బుడ్డి సూర్య ప్రకాష్, జనసేన పార్టీఅధ్యక్షులు నాయిని సతీష్, ఐదవ వార్డు నెంబర్ గూడవల్లి గణేష,బర్రె వాసు,షేక్ జానీ బాజీ, రొంపిచర్ల శ్యాము, శేషం కనకరత్నం, శేషంవెంకటేశ్వరరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావాత్ సైదులు, పఠాన్ బాజికాన్, నంబూరు దుర్గారావు, కేబుల్ ప్రసాద్, నాగవరపు స్వామి, ఓర్సు రాజేష్, జనసేన టిడిపి కార్యకర్తలు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

గణపతి పూజలో సౌమ్య

విశాలాంధ్ర- నందిగామ : నందిగామ పట్టణం శ్రీ రామలింగేశ్వర నగర్ నందు శ్రీ సాయి అయ్యప్ప స్వామి దేవాలయం నందు గురువారం నాడు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ప్రత్యేక పూజలలో పట్టణ తెదేపా కౌన్సిలర్లు మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం పొందిన మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య . అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

గుర్రం జాషువాకు నివాళులు

విశాలాంధ్ర-నందిగామ: తన రచనల ద్వారా అణచివేతను ఎదుర్కొంటున్న బడుగుల ఆవేదనను ఆవిష్కరించి, సమాజాన్ని నిలదీసిన దళితాభ్యుదయ వాది, సమసమాజ నిర్మాణ స్ఫూర్తిప్రదాత గుర్రం జాషువా అని మాజీ ఎమ్మెల్యే అన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ నందు గురువారం నాడు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య కార్యాలయం నందులిగుర్రం జాషువా జయంతిలి సందర్భంగా తెదేపా ఎస్సీ సెల్ నేతలు మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.గుర్రం జాషువా 1895 వ సంవత్సరం సెప్టెంబర్ 28 వ రోజు గుంటూరు లోని చాట్రగడ్డపాడు గ్రామం, లిగుర్రం వీరయ్య మరియు లింగమ్మలి దంపతులకు జన్మించారు.చదువు పూర్తి చేసుకున్న తరువాత మిషనరీ స్కూల్ లో ఉద్యోగం చేసారు. 1915 నుంచి 1916 వ సంవత్సరం వరకు లిసినిమా వాచకుడిగాలిపనిచేసారు.1928 నుంచి 1942 వరకు గుంటూరు లో ఉండే ఉన్నత పాఠశాలలో లితెలుగు పండితుడిగాలి పనిచేసారు.రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసారు.1957 నుంచి 1959 వరకు రేడియో కేంద్రం లో ప్రొడ్యూసర్ గా పనిచేసారు.జాషువా రాసిన రచనలలో లిగబ్బిళ్ళంలి ఒక మచ్చుతునక.1964లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం.1970లో కళాప్రపూర్ణ బిరుదు,పద్మభూషణ పురస్కారం జాషువా కి లభించిందని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య గుర్తు చేశారు.

కాలువల శుభ్రతకు అవసరమైన చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఇండియన్ స్వచ్ఛత 2.0 స్వచ్ఛతాహి సేవాలో భాగంగా స్వాతంత్ర సమరయోధుల బిల్డింగ్ వద్ద బందరు కాలువ కట్టపైన, బందర్ లాకులు వద్ద పేరుకు పోయిన చెత్తను స్వచ్ఛ వారియర్స్, వీఎంసీ పారిశుద్ధ కార్మికులుతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భం నగర పాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ కెనాల్ బండ్స్ సుందరీకరణ, కాలువల ప్రక్కన చెత్త వ్యర్థాలను వేయకుండా జల కాలుష్యాన్ని తగ్గించి, ప్రజల జీవితాలకు హానిని తగ్గించాలన్నారు. కాలువల్లో చెత్త, బిల్డింగ్ వ్యర్థాలను వేయరాదని, నగరంలో ఉన్న మూడు కాలువలను ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలను కోరారు. వాతావరణ, జల కాలుష్యాన్ని తగ్గించి నగరంలో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యటనలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పీ.రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణమూర్తి, బయాలజిస్ట్ సూర్యనాయక్, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడే రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కూచిపూడి : అక్టోబర్ రెండవ తారీకు గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ (మచిలీపట్నం) ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించేరక్తదాన శిబిరాల లో భాగంగా శుక్రవారం మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో నిర్వహిస్తున్నట్లు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా కార్యదర్శి భవిరి శంకర్నాథ్.తెలిపారు.జిల్లా కోశాధికారి కొండపల్లి బాలాజీ, మొవ్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం తరఫున కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడైన ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు తో కలిసి ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహిస్తామని వివరించారు.

మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరించాలి.

విశాలాంధ్ర-చల్లపల్లి: మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రతి ముస్లిం ఆచరించాలని ఖురాన్ గురువులు బోధించారు. గురువారం చల్లపల్లిలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఇస్లాం పతాకంతో పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అల్లాహు అక్బర్ అంటూ యువత నినాదాలు చేస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా ఖురాన్ గురువులు మాట్లాడుతూ, ప్రవక్త బోధనలను, ప్రపంచ శాంతికి ప్రవక్త, ఆయన వంశీయులు చేసిన కృషిని, ప్రాణత్యాగాలను వివరించారు.

సీఎం జగన్‌కు పశ్చిమకు వచ్చే అర్హత లేదు

జనసేన పార్టీ 44వ డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి విమర్శలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వాహన మిత్ర పథకాన్ని అందించడానికి ఈ నెల 29 వస్తున్న సీఎం జగన్ కు పశ్చిమ నియోజకవర్గంనకు వచ్చే అర్హత లేదని జనసేన పార్టీ 44వ డివిజన్ అధ్యక్షురాలు డివిజన్ అధ్యక్షురాలు మల్లెపు విజయలక్ష్మి ఘాటుగా విమర్శించారు. గురువారం జగన్ రాకను వ్యతిరేకిస్తూ పార్టీ సభ్యులతో కలిసి ఆమె నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జగన్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి కి చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ నియోజకవర్గానికి నిధులు ఎంత కేటాయించారనీ ప్రశ్నించారు. ప్రజలకు టిట్కో ఇళ్ళు ఇస్తాం అని, జగనన్న కాలనీలో ఇళ్ళు ఇస్తామని ప్రజలను మోసం చేసి స్థానిక ఎన్నికల్లో మీ కార్పొరేటర్ ను గెలిపించుకున్నారనీ అన్నారు. జగన్మోహన్ రెడ్డికి, వెల్లంపల్లి శ్రీనివాస్ కి దమ్ముంటే సితార సెంటర్ లోని గ్రౌండ్ లో మహిళలకు ఇళ్ళు కేటాయించాలని విజయలక్ష్మి డిమాండ్ చేశారు . పశ్చిమ నియోజకవర్గం లో 1300 ఇళ్ళు కట్టి ఉన్నా అవి ఎందుకు ఇప్పటి వరకు మహిళలకు అందజేయలేదనీ ప్రశ్నించారు. మహిళలకు ఇళ్ళు కేటాయించి అప్పుడు పశ్చిమ నియోజకవర్గం నకు రావాలన్నారు. జగన్ పాలనలో ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో పశ్చిమ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పనీ జరగలేదని విజయలక్ష్మి ఘాటుగా విమర్శించారు.

షేక్ రాజా సాహెబ్ ప్రసూతి ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చెయాలి

- మాట నిలబెట్టుకోలేని సీఎం పర్యటన అడ్డుకొంటాం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆనాడు మోసపూరితంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం పని తీరుపై 50 వ,డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్ వైసీపీ అధినేత పాలనపై విమర్శలు గుప్పించారు.గురువారం 50 వ,డివిజనులో గొల్లపాలెం గట్టు సాయిబాబా మందిరం సమీపంలో ఉన్న ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం,ఈ డివిజన్ లో షేక్ రాజా ఆస్పటల్ ను సూపర్ స్పెషాలిటీ ఆస్పటల్ చేస్తానని హామీ ఇచ్చి చేయలేదన్నారు.ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని గంగాధర్ డిమాండ్ చేశారు. కొండ ప్రాంత ప్రజలకు ఇళ్ల పట్టాలు, టిట్కో ఇల్లు గాని ఇవ్వలేదన్నారు. ఇక్కడ స్థానిక నాయకులు మరియు ఎమ్మెల్యే సమస్యలు పట్టించుకోవటం లేదని, రేపు వాహన మిత్ర ప్రోగ్రామ్ కు వచ్చే ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుని నిరసన తెలియజేస్తామని ప్రకటించారు. విజయవాడ సిటీ జనసేన పార్టీజాయింట్ సెక్రెటరీ శాభింకర నరేష్ ఆర్య కటిక మాట్లాడుతూ మా ఆర్య కటిక కులం అభివృద్ధికి ముఖ్యమంత్రి చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తంచేశారు.రేపు ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుని నిరసన తెలియజేస్తామని, తాము 2024 లో వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీకి గెలుపుకు కృషి చేస్తామని ప్రకటించారు.ఈ సమావేశంలో షాబికార్ నరేష్, పిళ్ళ రవి, మద్దెల కనకారావు, రెడ్డిపల్లి అనిత, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరస్వామి దేవస్థాన ఉత్సవ లడ్డూ రూ.54 వేలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసి యున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రి మహోత్సవాల ఉత్సవ లడ్డు వేలం పాటను దేవస్థాన కాలక్షేప మండపంలో గురువారం నిర్వహించారు. దేవదాయశాఖ అధికారుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో ఎమ్మెల్యే కొడాలి నాని మిత్రులు వల్లూరుపల్లి సుధాకర్, కొల్లి విజయ్‌లు 54వేల హెచ్చు పాటకు లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, మండలి హనుమంతరావు, చండురి శేఖర్, గిరిబాబాయ్, జ్యోతుల మణికంఠ, తదితరలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈద్ మిలాద్ ఉన్ నబి

విశాలాంధ్ర-గుడివాడ : ముస్లిం సోదరులకు పవిత్రమైన మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మియాఖాన్ (పెద్ద మజీద్) కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్తను గౌరవిస్తు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. మత గురువులు మాట్లాడుతూ సర్వ ప్రాణకోటి సంరక్షణకు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును ప్రపంచంలోని ముస్లిం సోదరులు ఈద్ మీలాద్ ఉన్ నబి వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. వేడుకల్లో భాగంగా కుల మతాలకతీతంగా ఎక్కడికక్కడ అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ర్యాలీలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి వలి, వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, మత గురువులు మహమ్మద్ అక్బర్, కమిటీ సభ్యులు కరీముల్లా ,షాహిద్, సాలేహా, మియా ఖాన్ జమాత్ సభ్యులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్, సెపక్ తక్రా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: కేబీసీ జడ్పి హెచ్ స్కూల్ బాయ్స్ పడమట విజయవాడ క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి కృష్ణా జిల్లాల ఎస్ జి ఎఫ్ హ్యాండ్ బాల్, సెపక్ తక్రా అండర్ 14 ,17 బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేపీ ప్రేమ సాగర్ తెలియజేశారు.ఈ ఎఫ్ జి.ఎఫ్ జిల్లా జట్ల ఎంపికలకు ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి సుమారు 500 మంది బాలబాలికలు పాల్గొన్నారు. కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు పటమట స్కూలు నుండి హ్యాండ్ బాల్ ఆట నందు 20 మంది , సెపక్ తక్రా ఆటలో 20 మంది అండర్ 14 ,17 విభాగాలలో బాల బాలికలు ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన పాఠశాల క్రీడాకారులను మరియు ఇంతటి తర్ఫీదునిచ్చినా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎల్ . దుర్గారావు ఎస్ . రమేష్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేపీ ప్రేమ సాగర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉపాద్యాయేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు . పాఠశాల దాత కోనేరు రాజేష్ (అడ్వకేట్)విద్యార్థులను అభినందిస్తూ అందరికీ క్రీడా దుస్తులను బహూకరించి వితరణ చేసి 29.09 2023న గుంటూరు జిల్లా తెనాలిలో జరిగే అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఆటల పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లా మరియు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

కొండపల్లిలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం, మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన ఈద్ మిలాద్ నబీ సందర్భంగా కొండపల్లిలో పురవీధుల వెంట భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బ్యాంక్ సెంటర్లోని జామియా మసీదు వద్ద మహమ్మద్ ప్రవక్త జ్ఞాపకార్థం జెండా ను సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అల్తాఫ్ బాబా మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త ప్రపంచ శాంతి కోసం ఆ అల్లాహ్ దూత గా వచ్చి మానవాళి మనుగడకు ఆయన శాంతి మార్గాన్ని సూచించారు అన్నారు, మిలధ్ ఉన్ నబీ ప్రవక్త జన్మదినం సందర్భంగా జరుపుకునే పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు మత గురువులు జాకీర్ మౌలానా, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.